క్లుప్తంగా

లయన్స్ నూతన కమిటీ ఎన్నిక



బాధ్యతలు స్వీకరిస్తున్న క్లబ్ బాధ్యులతో ఎమ్మెల్యే తదితరులు

భద్రాచలంఅర్బన్: లయన్స్ క్లబ్ భద్రాచలం నూతన కార్యవర్గాన్ని గురువారం రాత్రి ఎన్నుకున్నారు. ఈ మేరకు స్థానిక కార్యాలయంలో కార్యవర్గంతో గవర్నర్ శివప్రసాద్ ప్రమాణం చేయించారు. అధ్యక్షుడిగా రామలింగేశ్వరరావు, కార్యదర్శిగా పి.సీతారామిరెడ్డి, కోశాధికారిగా ఉడతా రమేష్, జాయింట్ సెక్రటరీగా నరసింహారావు, సభ్యులుగా వీవీవీ.సత్యనారాయణ, జీ.ఎస్.శంకర్‌రావు, సత్తిబాబు తదితరులు ప్రమాణ స్వీకారం చేయగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు వై.సూర్యనారాయణ, అడుసుమిల్లి జగదీష్, చావా లక్ష్మీనారాయణ, పల్లింటి దేశప్ప, వాసు, బి.రంగారెడ్డి, హరీశ్చందర్‌నాయక్, పూర్ణచందర్‌రావు, వెంకటరెడ్డి, గుండు శరత్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

అశ్వారావుపేటరూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కోరం లేక వాయిదా వేస్తున్నట్టు ఎంపీడీఓ శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు కుడా హాజరుకాలేదు.

ఫెర్టిలైజర్స్ డీలర్ల అసోసియేషన్ కమిటీ ఎన్నిక

చర్ల: ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టీసైడ్స్ డీలర్స్ మండల అసోసియేషన్ మండలాధ్యక్షుడిగా బోరా అప్పారావును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అప్పారావు, కార్యదర్శిగా నవీన్, ట్రెజరర్‌గా తాటికొండ భరత్‌రెడ్డి, సలహాదారులుగా ఏడారి గణపతి, దేవభక్తుని రామకృష్ణ, వీరభద్రంలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఎంఈఓకు వినతి

మణుగూరు రూరల్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మణుగూరు ఎంఈఓ వీరస్వామికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వర్కర్ల సంఘం(సీఐటీయూ) జిల్లా ఉపాధ్యక్షురాలు జీలకర పద్మ మాట్లాడుతూ... రాష్ట్రంలో మధ్యాహ్న భోజన వర్కర్లు సమస్యలతో సతమతమవుతున్నారని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 24న నిర్వహించే కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్రపల్లి సాంబశివరావు, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శైలజ, అరుణ, మునెమ్మ, సీతమ్మ, నాగమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

కార్మికులను తొలగించడంపై నిరసన

అశ్వాపురం: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో సీతారామ ప్రాజెక్ట్‌లో మూడేళ్లుగా కాంటాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న మహిళా కార్మికులను అర్ధాంతరంగా తొలగించడంపై సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం సీతారాంపురం గ్రామంలో జీఎం ఆఫీస్ మెయిన్ గేట్ వద్ద ధర్నా చేపట్టారు. జీఎం వరుణ్‌కుమార్‌తో నాయకులు చర్చించారు. 20 రోజుల క్రితం తొలగించిన 11 మంది మహిళా కార్మికులను విధుల్లోకి తీసుకుంటామని జీఎం హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, నాయకులు దంతాల జగదీష్, రాజేష్, ఈనపల్లి పవన్‌సాయి, సురేందర్ రెడ్డి, మోహన్, నాగేంద్రబాబు, శ్రీకాంత్, నరేష్, ఉపేందర్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

భాషా పండితులకు న్యాయం చేయాలి

మణుగూరు టౌన్: భద్రాద్రి జిల్లాలో అప్‌గ్రేడ్ అయిన పోస్టులు కేవలం పండిట్, పీఈటీలతోనే ఉన్నతీకరణ చేయాలని, పదోన్నతులు దక్కని పండిట్‌లకు న్యాయం చేయాలని టీజీటీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భుక్యా శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులకు సూచనలు చేస్తూ వెంటనే బ్లాక్ చేసిన పోస్టులు ఓపెన్ చేసి అర్హత గల పండితులకు ప్రమోషన్ ఇచ్చేలా ఆదేశించాలన్నారు.

రెండు బైకులు ఢీ

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని చర్ల రోడ్డులోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద శుక్రవారం అదుపుతప్పి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలు బైకులపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలవ్వగా స్థానికులు వారిని ఆస్పత్రికి తరలించారు.

యోగాతో ప్రశాంతత..

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

యోగాతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పలువురు వక్తలు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలు, కార్యాలయాలు, ఆస్పత్రిల్లో యోగాసనాలు వేశారు. శిక్షకులు అభ్యాసకులతో వివిధ ఆసనాలు వేయించి యోగా ప్రాధాన్యత వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంఅర్బన్: సీఆర్పీఎఫ్ క్యాంపులో యోగా చేస్తున్న పోలీసులు



మణుగూరు రూరల్: ఆసనాలు వేస్తున్న వాకర్స్



భద్రాచలంటౌన్: సరోజిని వృద్ధాశ్రమంలో..



చండ్రుగొండ: కస్తూర్బా విద్యాలయంలో..



దుమ్ముగూడెంలో..



అశ్వారావుపేటరూరల్: వ్యవసాయ కళాశాలలో..



ములకలపల్లి: శివమందిర్‌లో..



అశ్వాపురం: మొండికుంటలో..



చర్ల రూరల్: కొయ్యూరు ఆస్పత్రిలో..



అన్నపురెడ్డిపల్లి: ఎర్రగుంట జెడ్పీ పాఠశాలలో..

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



అశ్వారావుపేటరూరల్: నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు



దుమ్ముగూడెం: రేగుబల్లి -2 ఆశ్రమ పాఠశాలలో..



గుండాల: అనంతపు పాఠశాలలో..

అశ్వారావుపేటరూరల్: ఈ నెల 24న భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ఎదుట టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కౌన్సిలర్ కె.మాధవ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ వసతిగృహం వద్ద శుక్రవారం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు నర్సింహారావు, రవి, భాస్కర్, రమేష్, డి సునీత, విమల, విజయకుమారి పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ సిబ్బంది భోజన సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు.

గుండాల: ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీ ప్రక్రియ చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు డిమాండ్ చేశారు. గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి చాట్ల శ్రీనువాసరావు, ప్రధానోపాధ్యాయులు బావ్ సింగ్, లక్ష్మి బాయమ్మ, హైమావతి, పూర్ణ, నాగమణి, భానుచందర్, జోగయ్య, రాంబాబు, కవీందర్, వసంతరావు ఉన్నారు.

ముగిసిన చిన్న కొర్రాజుల స్వామి జాతర

అశ్వారావుపేటరూరల్: మండలంలోని పాత నారంవారిగూడెం గ్రామంలో ఐదు రోజులుగా సాగుతున్న చిన్న కొర్రాజుల స్వామి జాతర ఉత్సవాలు శుక్రవారం ముగిసాయి. ఈ సందర్భంగా అడవి నుంచి తీసుకొచ్చిన సరువులతో తయారు చేసిన నిప్పుల గుండంలో నడిచి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు జూపల్లి రమేష్ పాల్గొన్నారు.



జాతరలో భక్తుల సందడి

ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి

బూర్గంపాడు: తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సారపాక ప్రధాన కూడలిలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దమ్మపేట: మండలంలోని గండుగులపల్లిలో గండుగులపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త అయిన జయశంకర్, తన జీవితాన్నే తెలంగాణ ఉద్యమానికి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.



దమ్మపేట: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

అశ్వాపురం: మండలంలోని మొండికుంట గ్రామంలో కాంగ్రెస్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



బూర్గంపాడు: సారపాకలో..



అశ్వాపురం: మొండికుంటలో..

పాయంకు పొదెం పరామర్శ



నివాళులర్పిస్తున్న పొదెం, నాయకులు

మణుగూరు టౌన్: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అమ్మ పాయం రాములమ్మ ఇటీవల మృతిచెందగా శుక్రవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ఎమ్మెల్యేను పరామర్శించారు. సమితిసింగారంలోని పాయం నివాసంలో రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, రఘురాం, కొర్సా ఆనంద్, గుడిపూడి కోటేశ్వరరావు, తాటి భిక్షం, కూరపాటి సౌజన్య, పాలమూరి రాజు తదితరులు పాయంను పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

భద్రాచలంఅర్బన్: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని చర్ల రోడ్డులోని రాజుపేట కాలనీ నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

● ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్: భద్రాచలం ఏజెన్సీలోని ఆదివాసీ యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా ఈ నెల 20న దమ్మపేటలో ప్రారంభమైన ఒలింపిక్ డే రన్ శుక్రవారం భద్రాచలం చేరుకోగా క్రీడా జ్యోతిని క్రీడాకారులు ఎమ్మెల్యే వెంకట్రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒలంపిక్ క్రీడలు క్రీడాజగత్తులో మొదటి స్థానాన్ని కలిగివున్నాయని, ఈ క్రీడలపై అవగహన గురించి ఒలింపిక్ డే రన్ భద్రాచలంలో నిర్వహించటం జరిగిందన్నారు. ఈ ఒలంపిక్ డే రన్ ఆదివారం ఇల్లెందు చేరుకుని, ఈనెల 23న కొత్తగూడెంలో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహీధర్, జన్ను గిరి ప్రసాద్, పీడీ దుర్గారావు, పి.నాగేందర్, ఈ. ప్రవీణ్, శ్వేత, ఇందు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట్రావు

ఎమ్మెల్యే జారేకు వినతుల వెల్లువ

దమ్మపేట: అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజలు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. మండలంలోని గండుగులపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారేను, నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అధిక సంఖ్యలో విచ్చేసిన ప్రజలకు తగిన సమయం కేటాయించిన ఎమ్మెల్యే, వారితో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై స్పందనగా సంబంధిత అధికారులతో మాట్లాడి, పరిష్కరించాలని సూచించారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ఉద్యోగుల రాకపోకలపై తనిఖీ

మణుగూరు టౌన్: సింగరేణిలో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్య సాధనే లక్ష్యంగా ఉద్యోగుల పని సంస్కృతి మెరుగుపరిచేందుకు ఇటీవల పలు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మణుగూరు ఏరియా జీఎం కార్యాలయ ఉద్యోగుల రాకపోకలు, మస్టర్ నమోదు తదితర అంశాలపై శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఏరియాలో పర్యటించిన అధికారులు ఈ విషయమై నిశితంగా పరిశీలించడం చర్చనీయాంశంగా మారింది.



వివరాలు ఆరా తీస్తున్న అధికారులు

కేసీహెచ్‌పీలో సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న కార్మికులు

మణుగూరు రూరల్ : సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కేసీహెచ్‌పీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం డీజీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వత్సవాయి కృష్ణంరాజు మాట్లాడుతూ... కార్మికులు కొన్ని రోజులుగా తాగునీటి లేక ఇబ్బందులు పడుతున్నారని, యాజమాన్యం, సంబంధిత అధికారులు కానీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అనంతరం జీఎం మధన్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిల్వేరు గట్టయ్య, జయరాజు, వర్మ, కార్మికులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

ములకలపల్లి: ఈనెల 23న సారపాకలో నిర్వహించే ఏఐటీయూసీ జిల్లా ద్వితీయ మహాసభను విజయవంతం చేయాలని సంఘ జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ పిలుపునిచ్చారు. మండలపరిధిలోని జగన్నాథపురంలో శుక్రవారం సభ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. కో–ఆప్షన్ సభ్యుడు జబ్బార్, కార్మికులు గద్దల మహేశ్,గద్దల రమేశ్, ముత్తిని వాసు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

అశ్వారావుపేటరూరల్: జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ)పై స్థానిక అంగన్‌వాడీ టీచర్లకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని సీడీపీఓ రోజారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్త విద్యా విధానంపై శిక్షణ పొందిన తర్వాత ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో ఇదే విధానాన్ని అమలు చేయాలన్నారు. మాస్టర్ ట్రెయినీలు వరలక్ష్మీ, మాధవి, సూపర్‌వైజర్లు విజయలక్ష్మీ, సౌజన్య, పద్మావతి, టీచర్లు పాల్గొన్నారు.

వేగ నియంత్రణపై దృష్టి



స్టాప్‌బోర్డులు ఏర్పాటుచేస్తున్న పోలీసులు

ములకలపల్లి: వాహనాల వేగ నియంత్రణపై పోలీసులు దృష్టి సారించారు. ఈమేరకు పాల్వంచ- మండలపల్లి రహదారిపై శుక్రవారం ప్రత్యేకంగా స్టాప్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఎస్సై రాజమౌళి పర్యవేక్షణలో ప్రమాదకర మలుపులున్న సీఎస్‌బీ బ్యాంక్ ఎదుట, కంపగూడెం క్రాస్‌రోడ్డు వంటి ఐదు ప్రాంతాల్లో వీటిని ఏర్పాటుచేశారు.

11వ సారి రక్తదానం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణానికి చెందిన రంజిత్ నాయక్ 11వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడికి ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరమని సోషల్ మీడియాలో విషయం తెలుసుకున్న రంజిత్ రక్తదానం చేశాడు.

సీజనల్‌పై అప్రమత్తంగా..

పూడికతీత పనుల్లో పారిశుద్ధ్య సిబ్బంది

- వానాకాలంలో వచ్చే ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు
- కాలనీల వారీగా పనులు వేగవంతం



డ్రెయినేజీలో పూడిక తీస్తున్న దృశ్యం

భద్రాచలంఅర్బన్: వర్షాకాలం ఆరంభంకావడంతో భద్రాచలం గ్రామ పంచాయతీ అధికారులు లోతట్టు ప్రాంతాల్లో ముంపు పడకుండా ముందుస్తు వ్యూహాన్ని రచిస్తున్నారు. ఈ మేరకు పంచాయతీ అధికారి శ్రీనివాస్ కార్యాచరణ సిద్ధం చేయడంతో పాటు ప్రజారోగ్య విభాగంలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. భద్రాచలం పట్టణంలో 20 వార్డులు ఉండగా, 40 కాలనీలు ఉన్నాయి. వీటిలో సుమారు జనాభా 85 వేల మంది ఉంటారు. పట్టణ వ్యాప్తంగా అధిక శాతం ప్రధాన కాల్వలు ఉండగా, కొన్ని కాలనీల్లో మధ్య తరహా కాల్వలు ఉన్నాయి. అదే విధంగా కొన్ని కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేని పరిస్థితి కూడా ఉంది. ఇందుకు పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న వివిధ కాలనీల్లో కావాల్సిన మౌలిక వసతులపై సర్వే జరుగుతున్నట్లు సమాచారం. భారీ వర్షాలు కురిసే సమయంలో లోతట్టు ప్రాంతాలు ముంపు బారిన పడకుండా చెక్ పెట్టేందుకు పట్టణంలో అన్ని ప్రధాన చిన్న కాల్వల్లో పేరుకుపోయిన పూడికలను తొలగిస్తున్నారు. వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగిస్తున్నారు. దీనికోసం బృందాల వారీగా పనులు చేపడుతున్నారు.

పారిశుద్ధ్య పనుల్లో బిజీ..

భద్రాచలం గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న 250 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉండగా కేవలం ఒక్కరే రెగ్యులర్ సిబ్బంది పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. కాల్వల్లో పేరుకుపోయిన పూడికలను తొలగిస్తున్నారు. ఉదయం వేళ యథావిధిగా ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తుండగా, మధ్యాహ్నం వేళల్లో కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించేలా చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం పట్టణ పరిధిలో తడి చెత్త పొడి చెత్త పూర్తి స్థాయిలో తగ్గించాలన్నదే ధ్యేయంగా ఈ పనులు చేపడుతున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం



వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణంలో కాల్వల్లో పేరుకుపోయిన పూడికలను తొలగించే పనులు చేపడుతున్నాం. ఉదయం వేళల్లో ఇంటింటి చెత్త సేకరణ చేపట్టి, మధ్యాహ్నం వేళల్లో కాల్వలు శుభ్రం చేసేలా కార్యాచరణ రూపొందించాం. ఈ మేరకు పనులు జరుగుతున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకుంటాం.

– సీహెచ్. శ్రీనివాస్, పంచాయతీ అధికారి, భద్రాచలం